865) ఆహిరి / హిందోళ

ప|| ఎంత మోహమో కాని ఇతడు నీమీదను | సంతతము బాయకిటు సరుస నున్నాడు ||

చ|| పలుకవే పతితోడ పగడవాతెర దెరచి | చిలుకవే సెలవులను చిరునవ్వులు |
మొలకసిగ్గులివేల మోనంబు లింకనేల | కలయికకు వచ్చి ఇదె కాచుకొన్నాడు ||

చ|| కనుగొనవే వొకమాటు కలువకన్నుల నితని | పెనగవే కరములను ప్రియము చల్లి |
పొనిగేటి తమకమేల పొసగి గుట్టికనేల | నినుగదియువేడుకను నిలుచున్నవాడు ||

చ|| కొసరవే యీవేళ కూరిములు సారెకును | విసరవే సణగు లిటు వేమారును |

**************************************************************************************



**************************************************************************************

వెస రతుల మరిగి శ్రీవేంకటేశుడు గూడి | సుసరమున నీతోడ జొక్కుచున్నాడు ||